
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 315 | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం



- 'ప్రైవేటు'లో 90 శాతం సిజేరియన్లే.. ఇది సరికాదు
- తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించబోదని
- గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలి
- యోగా నేర్పించే పరిస్థితి రావాలి
- "ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే
- భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించబోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పట్నుంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. వైద్యారోగ్యశాఖపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ఈమేరకు మాట్లాడారు. "ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయి" అన్నారు. "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కావాలనేది మనందరి ఆకాంక్ష. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారు. 2047 నాటికి చైనా జనాభా వంద కోట్లే ఉంటుంది. అప్పటికి భారత్‌లో 162 కోట్లు అవుతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ - మిగతా3లో

## మెరుగైన విద్యుత్ సరఫరా కోసం రూ.5,500 కోట్లు

- భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ట్రాన్స్ కో చేపట్టే వివిధ పనులతో నెట్ వర్క్ ఓవర్ లోడ్ తగ్గడంతో పాటు లో ఓల్టేజ్ సమస్యలను తగ్గించడానికి అవకాశం
- రాష్ట్రంలో 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుంది
- పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నాంజ



**అమరావతి**

గృహ, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాల భవిష్యత్ డిమాండ్ తీర్చడానికి ట్రాన్స్ కో పరిధిలోని 68 ప్రాంతాల్లో రూ.5,500 కోట్లతో వివిధ అభివద్ధి పనులు చేపట్టామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్లకు సంబంధించి ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర యాదవ్, పేరాబత్తుల రాజశేఖర్, బీటీ నాయుడులు అడిగిన ప్రశ్నకు మంగళవారం నాడు శాసన మండలిలో మంత్రి గొట్టిపాటి సమధానం చెప్పారు. ట్రాన్స్ కో చేపట్టే వివిధ పనులతో నెట్ వర్క్ ఓవర్ లోడ్ తగ్గడంతో పాటు లో ఓల్టేజ్ సమస్యలను తగ్గించడానికి అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుం దన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నామని స్పష్టం చేశారు. పనులన్నీ పూర్తయితే లో ఓల్టేజ్ సమస్య కూడా తగ్గుతుందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 400 కేవీ సబ్ స్టేషన్లు 18, 220 కేవీ సబ్ స్టేషన్లు 113తో పాటు 132 కేవీ సబ్ స్టేషన్లు 244 ఉన్నాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న - మిగతా3లో

## మార్కాపురంలో 625 పడకలతో పీపీపీ విధానంలో వైద్య కళాశాల



- గిరిజన ప్రాంతాల్లో 90 శాతం వైద్యుల పోస్టుల భర్తీ
- శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల భర్తీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించా రు. రాష్ట్ర శాసనసభలో - మిగతా3లో

## వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

- గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా వైసీపీ వాకౌట్ చేసిన పరిస్థితి
- మండలిలో మంత్రి నారా లోకేష్




**అమరావతి**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి.. ఇప్పుడు ఏవిధంగా మాట్లాడతారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై మంగళవారం శాసన మండలిలో వైసీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా ఛైర్మన్ తిరస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. బీఏసీలో ఈ అంశంపై - మిగతా3లో

## విజయవాడ ఉత్సవ్‌కు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

- రేపు విజయవాడకు ఉపరాష్ట్రపతి
- పున్నమి ఘాట్ లో ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్..



**అంకుశం ప్రతినిధివిజయవాడ : సెప్టెంబర్ 23**

విజయవాడ ఉత్సవ్ లో పాల్గొనేందుకు ఈనెల 24న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నగరానికి రానున్న నేపథ్యంలో ప్రధాన వేదిక అయిన పున్నమి ఘాట్ లో ఏర్పాట్లను ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ పోలీసు, రెవెన్యూ, పర్యాటక, పురపాలక విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అతిథులు, భక్తులు ఘాట్ వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేరుకునేలా ప్రత్యేక మార్గాలు ఏర్పాటుచేయాలని సూచించారు. వివిఐపి, విఐపి, సాధారణ భక్తుల వాహనాల కోసం వేర్వేరు పార్కింగ్ జోన్లు కేటాయించాలని ఆదేశించారు. స్పష్టమైన సూచికలతో రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రత విషయంలో ఎలాంటి లోపం ఉండకూడదని ఎంపీ శివనాథ్ స్పష్టంగా పేర్కొన్నారు. ఏసిపి దుర్గారావు, సిఐ ఉమామహేశ్వరరావు, ఎస్సై ప్రకాష్ లతో ప్రత్యేకంగా మాట్లాడి భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అతిథులు, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్లు, వైద్య సదుపాయాలు సమగ్రంగా ఉండాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అనంతరం ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్ కేవలం నగర పండుగ మాత్రమే కాదు, రాజధాని అమరావతి ప్రతిష్టను ప్రతిబింబించే వేదిక. ఉపరాష్ట్రపతి పర్యటనతో ఈ ఉత్సవం జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందనుంది. అందుకే అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, విజయవంతంగా నిర్వహించాలి" అని అన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ముత్తవరపు మురళీ కృష్ణ, అనిల్ సుంకర, శ్రేయాస్ మీడియా అధినేత శ్రీనివాస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న,మాజీ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమలేష్, నగరాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బొడ్డుపల్లి శ్రీను, సురభి బాలు, కుంచం దుర్గరావు, హాజీజ్, జాహీద్, ఈగల సాంబ, ఎ.కొండ, క్లస్టర్ ఇన్చార్జులు ధనేకుల సుబ్బారావు, యేదుపాటి రామయ్య, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, టిడిపి నాయకులు గంగాధర రెడ్డి, సుభానీ, ఉమామహేశ్వరరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సేవలు కొనసాగుతాయి


- మంత్రి లోకేష్ తో జిల్లా ఎమ్మెల్యేలుభేటి
- ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ జరుగుతుందని మంత్రి లోకేష్ హామీ
- ఆర్డీటీ విషయంలో ఆందోళన అవసరం లేదన్న మంత్రి సవిత, ఎమ్మెల్యేలు సునీత, కాలువ
- వైసీపీ ఆర్డీటీని రాజకీయాలకు వాడుకుంటోందన్న దగ్గుపాటి, ఎంఎస్ రాజు
- ఆర్డీటీని కాపాడే బాధ్యత మాపై ఉందన్న పల్లె సింధూర, సురేంద్రబాబు





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 23**

అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సేవలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటగా మేము చెబుతున్నామని.. అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ను - మిగతా2లో



## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** సుదీర్ఘకాలంగా విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్నా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ శాఖ లో ఉన్నటువంటి అధికారులు & ఉద్యోగుల కార్మికులు 35 సంఘాలు కలిపి JAC గా ఏర్పాటు అయి సమస్యలపై పోరాటం సాగిస్తున్నారు. ఇందులో భాగంగా అమలాపురం నల్ల కాలువ వంతెన వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అంబటి రాజారత్నం, మట్టపర్తి వెంకట రమణ, పి.ఎస్.ఎస్. వెంకటేశ్వరరావు, వేగుళ్ల. వీర్రాజు, అడపా వెంకట్, వి.యూ రాజ్ కుమార్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్లను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**




**పోరుమామిళ్ల/కడప, సెప్టెంబర్ 23 (అంకుశం పత్రిక):** పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్లను మండలాల్లో కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి నిర్మాణాలను పూర్తిచేసి నిర్వహణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాలులో జిల్లా వ్యాప్తంగా సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసి, అన్ని పరికరాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, స్మార్ట్ కిచెన్స్ పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఏపి ఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తిఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం వృద్ధి -డాక్టర్ శివకృష్ణ



**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 23:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం వృద్ధి చెందుతుందని డాక్టర్ శివకృష్ణ తెలిపారు. మంగళవారం ప్రసన్నాయపల్లి సచివాలయ పరిధిలోని చిన్మయనగర్ లో "ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబము" కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి గారు మాట్లాడుతూ మహిళలు రోజువారీ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్త్రీల ఆరోగ్యము పై ప్రత్యేక దృష్టితో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి.శశికళ, టీడీపీ యువనేత ఉప్పర శీనా, సీడీపీఓ ఉమాశంకరమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు అరుణమ్మ, హేమలత, ఎం.ఎల్.హెచ్. పిలు ప్రసన్న, ప్రియాంక, ఏఎన్ఎంలు శారద, చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగూర్ హుసేన్ ఆధ్వర్యంలో పరిటాల శ్రీ రామ్ జన్మదిన వేడుకలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 23:** ధర్మవరం నియోజకవర్గం,అభివృద్ధి కోసం టీడీపీ తరుపున కృషి చేస్తున్న యువ నేత పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ వద్ద ఘనంగా ..పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు నిర్వహించి ,బర్తే కేక్ కటింగ్ కార్యక్రమంలో,నాగూర్ హుస్సేన్,గంగారపు రవి, ధనుంజయ్, మాబు,హరి, వెంకట్ నారాయణ,బాబావలి, ఆటో వలీ,రఫీ,హేమరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం రైల్వే స్టేషన్లో ఆర్. పి. ఎఫ్. వారోత్సవాలు సందర్బంగా ప్రయాణికులకు అవగాహన కార్యక్రమంలో ఆర్ పి ఎఫ్ బృందం




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 23:** రైళ్ల లో ప్రయాణం చేసే వారు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి. ఇతరుల నుండి మోస పోకుండా, ప్రయాణికులు దొంగల బెడద ను కాపాడుకోవడానికి వీలుగా 139 ఫోన్ నంబర్ కు కాల్ చేయాలని ఇతరులు కొత్త వారి పట్ల జాగ్రత్త గా ఉండాలని మత్తు, కూల్ డ్రింక్ లను ఉచితంగా ఇస్తే తీసుకోరాదని ఆలా ఆశ పడి కూల్ డ్రింక్స్ తీసుకుంటే మత్తు లో పడినపుడు మన దగ్గర విలు వైన వస్తువులు, దొంగిలించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అవగాహనా కార్యక్రమం లో ధర్మవరం రైల్వే ఆర్ పి సీఐ ఇ. నాగేశ్వరావు, ఎస్ ఐ ఏ. కోటేశ్వరరావు, ఏ ఎస్ ఐ కె. పుల్లయ్య, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.రైల్వే ఆర్ పి ఎఫ్ వారోత్సవాలు సందర్బంగా ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ. ఏ. కోటేశ్వరరావు తెలియజేసారు.

# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలి

**- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**- అఖిల భారత న్యాయవాదుల సంఘం కరపత్రాల విడుదల**




**అంకుశం ప్రతినిధి అనంతపురం సెప్టెంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ అఖిల భారత న్యాయవాదుల సంఘం పిలుపుమేరకు అనంతపురం జిల్లా అఖిలభారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం బార్ అసోసియేషన్ నందు న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని, న్యాయవాదుల డిమాండ్లను వెంటనే పూర్తి చేయాలని కరపత్రాలను మంగళవారం ఐలు జిల్లా కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.గురుప్రసాద్, ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ మెంబెర్ రామిరెడ్డి, ఐలు గౌరవ అధ్యక్షులు సితారామరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని, న్యాయవాదుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని, జూనియర్ న్యాయవాదుల కోసం న్యాయ మిత్ర పథకం కింద ప్రతినెల వారికి ఇచ్చే శిక్షణ భృతిని పెంచుతామని, న్యాయవాదులకు ఇచ్చిన ప్రతి హామీను కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలపై ఆల్ ఇండియా లాయర్ యూనియన్ (ఐలు) దాశాల వారిగా ఉద్యమాలు చేపడుతుందని తెలియజేశారు. అఖిలభారత న్యాయవాదుల సంఘం ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి మెమోరాండాలు సమర్పిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా న్యాయస్థానాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మా డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించడమైనది ఇందులో భాగంగా విజయవాడలో రాష్ట్రస్థాయి ధర్నా చేపట్టాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐలు అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప, సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, జిసి ప్రకాష్, కమిటీ సభ్యులు కరిమలగిరి, అశోక్, చంద్రశేఖరు, మల్లేష్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జగన్ హయాంలో 3,116 తప్పుడు కేసులు

**- పొలిటికల్, మీడియా, అమరావతి ఉద్యమకారులపై అత్యధికంగా కేసులు**

**- కేసుల ఎత్తివేతపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం**

**- మండలిలో హోంమంత్రి వంగలపూడి అనిత**



**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 23):** గత ప్రభుత్వం అమలు చేసిన తప్పుడు, అక్రమ కేసులపై శాసన మండలిలో చర్చ జరిగింది. కొణిదెల నాగబాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడితే వందలాది మందిపై కేసులు పెట్టారని, తన పైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడంతో కడప కోర్టుకు నేను హాజరయ్యానని అన్నారు. గత ప్రభుత్వ చీకటి జీవోలు తెచ్చే సంస్కృతిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించదని స్పష్టం చేశారు. అన్ని కేసులను చట్ట ప్రకారం పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యమించిన టీచర్లపై నమోదైన కేసుల్లో 80 శాతం ఎత్తివేశామని, మిగిలిన కేసుల పరిష్కారానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2019 నుండి 2024 మధ్యకాలంలో మొత్తం 3,116 తప్పుడు కేసులు పెట్టిందని హోంమంత్రి వంగలపూడి అనిత శాసనమండలిలో వెల్లడించారు. ఈ కేసుల్లో రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై అభిప్రాయాలు వ్యక్తం చేసిన సాధారణ ప్రజలపై కూడా కేసులు పెట్టారని ఆమె చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే, సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకే లేదా ఫార్వార్డ్ చేసినందుకే ప్రజలపై కేసులు పెట్టారు అని ఆమె విమర్శించారు. అమరావతి రైతులు రాజధాని కోసం చేసిన ఉద్యమంలో వందలాది కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఈ కేసుల్లో కొన్ని విచారణ దశలో ఉండగా, మరికొన్ని ట్రయల్ పెండింగ్ లో ఉన్నాయి. కొన్ని కేసులు కోర్టుల పరిధిలో విచారణలో ఉన్నాయి అని వివరించారు. ఈ వ్యవహారంపై త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తారని హోంమంత్రి తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ శాఖలతో సమన్వయంగా సమావేశమై కేసుల పరిష్కారంపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. అంతేకాకుండా ఇటీవల సాక్షి పత్రికలో ఎన్డీయే కూటమి సభ్యుల్లో 94 శాతం మందిపై కేసులున్నాయన్న వార్తలపై స్పందిస్తూ, వారు గుర్తించాల్సింది ఒక్కటే – మా నాయకులపై కోడి కత్తి కేసులు, గొడ్డలి వేటు కేసులు, లేదా తల్లి, చెల్లెలు పేరుతో పెట్టిన పర్సనల్ కేసులు లేవు. ఇవన్నీ రాజకీయ కేసులే. గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎత్తిచూపినందుకు మాత్రమే ఈ కేసులు నమోదయ్యాయి అని హోంమంత్రి స్పష్టం చేశారు.

## సంపన్న, ఆరోగ్యకరమైన మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి**

**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 23:** ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 అనే దార్శనికతతో 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించుకుందని ఇందులో భాగంగా రాప్తాడు మండలాన్ని దృఢమైన ఆర్థిక వ్యవస్థగా సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన మండలంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పీ4- జి .ఎస్.డబ్ల్యూ.ఎస్ యాప్ పై గ్రామ సచివాలయాల సిబ్బందికి పేదరిక నిర్మూలనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ..మండలంలో ఆర్థిక వృద్ధి సాధించడం, తలసరి ఆదాయాన్ని పెంచడం, పేదరికం లేని, ఉపాధి కల్పనతో కూడిన మండలంగా రాప్తాడును అభివృద్ధి చేయడం, ప్రజలందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించే వాతావరణాన్ని సృష్టించడం, మానవ వనరులను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై సమగ్ర లక్ష్యాలను నిర్దేశించుకున్నామన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఎర్రగుంట, ప్రసన్నాయపల్లి పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున, మాధవీలతలు మండలంలోని సచివాలయం సిబ్బందికి పీ4-జీ.ఎస్.డబ్ల్యూ.ఎస్ యాప్ ను ఉపయోగించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పై అవగాహన, ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భానురేఖ, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు

-మొదటిపేజీ తరువాయి

చర్చకు ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం దిగేనాటికి రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టారు. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు ఎగ్గొట్టారు. ఆర్టీఎఫ్ కింద 3వేల కోట్లు పెండింగ్ లో పెట్టారు. ఎంటీఎఫ్ కింద 895 కోట్లు పెండింగ్ లో పెట్టారు. 2024%-%25 ఏడాదికి వచ్చేసరికి కూటమి ప్రభుత్వంలో రూ.1,200 కోట్లు విడుదల చేశాం. పెండింగ్ లో ఉన్న రూ.1,400 కోట్లు వచ్చే మూడు నెలల్లో విడుదల చేస్తాం. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టి ఇప్పుడు ఏవిధంగా మాట్లాడతారని కౌంటర్

## విద్యుత్ ఏఈఈని ఉద్యోగం సస్పెండ్ చేయాలి



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 22:** పశ్చిమ బెంగాల్ కు చెందిన ప్రైవేట్ కార్మికుడు ఎస్.కె బైసి విద్యుత్ షాక్ కు గురికావడానికి కారణమైన మండల విద్యుత్ ఏఈఈ శివప్రసాద్ ను వెంటనే ఉద్యోగం సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నీల రామాంజనేయులు డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఈనెల 20వ తేదీన ప్రైవేట్ కార్మికుడు ఎస్.కె బైసి విద్యుత్ షాక్ కు గురై కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనకు సంబంధించి కారణాలను తెలుసుకునేందుకు ట్రాన్స్ కో డీఈఈ జేవి రమేష్ మంగళవారం మండలంలోని హంపాపురం విద్యుత్ సబ్ స్టేషనును ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమాచారం తెలుసుకున్న సిఐటియు నాయకులు అక్కడికి వెళ్లి డిఇతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నిల రామాంజనేయులు మాట్లాడుతూ హంపాపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 33 కెవి ఫిట్టింగ్ పనులను ఓ కాంట్రాక్టర్ తన కూలీలతో పనులు చేయిస్తున్నాడన్నారు. హంపాపురం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఎల్ సి తీసుకున్నామని విద్యుత్ అధికారులు చెప్పడంతో ఎస్.కె బైసి అనే కార్మికుడు ఎస్వీఐటి కళాశాల వెనుక వైపు ఉన్న 11 కెవి ఫోల్ మీద కూర్చుని జంపర్ కు కనెక్షన్ ఇస్తుండగా సబ్ స్టేషన్ సిబ్బంది ఉన్నఫలంగా విద్యుత్ సరఫరా చేయడంతో విద్యుత్ షాక్ గురై పోల్ మీద నుంచి కింద పడి కాలిన గాయాలతో తీవ్రంగా గాయపడ్డాన్నారు. మండల విద్యుత్ ఏఈఈ శివప్రసాద్ నాయుడు నిర్లక్ష్యం వలన విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడన్నారు. గతంలో కూడా ఏఈ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనలు అనేకం ఉన్నాయని, ఏఈఈని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసేంతవరకు తమ పోరాటం ఆగదన్నారు. ఏఈపై చర్యలు తీసుకోని పక్షంలో డిఈ, ఎస్ ఈ కార్యాలయాలతో పాటు కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయక్, మండల నాయకులు పుష్పరాజ్, బ్రహ్మయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిట్లర్ ని తలపించే విధంగా అనపర్తిలో నల్లమిల్లి పాలన ఉంది- మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** దసరా అంటే చెడుపై మంచి గెలుపు.. కానీ అనపర్తి నియోజకవర్గంలో పరిస్థితులు పూర్తి భిన్నం..! కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హిట్లర్ తరహా పాలనలో అనపర్తి నియోజకవర్గ పేదలపై, ప్రజలపై, వైసిపి కార్యకర్తలపై దౌర్జన్యాలు, అక్రమాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 9 దారుణ దాడులువివరిస్తూ...

1.నిక్కార్సైన వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడులుబీ వారి ఇళ్లు, షాపులు, షెడ్లపై రౌడీయిజం,

2.పెదపూడి మండలం, దోమాడ గ్రామంలో పేదల ఇళ్లను, ప్రైవేట్ లేఔట్ నుంచి వచ్చే కమిషన్ కోసం కూల్చివేయించడం,

3.బిక్కవోలు,రాజుపాలెం, పెదపూడి, పందలపాక లో వైయస్ఆర్సీపీ సానుభూతిపరుల ఇళ్లు, షెడ్లు,దుకాణాలు ధ్వంసం,

4.కొమరిపాలెంలో వైసీపీ సానుభూతిపరుడి ఇల్లు కూల్చివేయించడం,

5.కుతుకులూరులో పేద దళితుల పాకలు తొలగించటం,

6.రామవరం లో గోవా ని తలపించే విధంగా అక్రమ క్యాసినోలు, పేకాట క్లబ్బులు,

7.నియోజకవర్గంలో 24 గంటలూ మద్యం అందుబాటులో ఉండడం,

8.అనుమతి లేని బెల్ట్ షాపులు ప్రతి పేటలో,

9.దుప్పలపూడిలో టీడీపీ నాయకుడు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు %చీఎ% దళిత మహిళపై హత్యాయత్నం చెయ్యటం. ఇటువంటి పాలన ఎప్పుడూ లేదని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి అన్నారు.

చెడుపై మంచి గెలుపు, అక్రమాలకు సమాధానం – ఇదే దసరా పండుగ సందేశం అని చెప్పారు.

## శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయం లో దసరా పూజలు !



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 23:** పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చారు.రెండవ రోజు మహిళలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయం కమిటీ నిర్వాహకులు దాసరి వెంకటేశు (చిట్టి )

# జీ ఓ 5 ను వెంటనే రద్దు చెయ్యాలి





- బీసీ రిజర్వేషన్ బలిజ కాపు వర్గాలకు అమలు పరచాలి
- త్వరలో రాష్ట్ర కాపు జేఏసీ పక్షాన ఆమరణ దీక్ష చేస్తా..
- కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి -సెప్టెంబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీ ఓ 5 ను వెంటనే రద్దు చేయాలనీ గిరి బలిజ లో బలిజ ను తొలగించాలని రాష్ట్ర కాపు జేఏసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ రాయలసీమ పర్యటన లో భాగంగా పుట్టపర్తి బలిజ సంఘ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి మంగళవారం పుట్టపర్తి పట్టణం లో హాజరయ్యారు. ఈ సందర్భంగా చందు జనార్దన్ మాట్లాడుతూ దొమ్మరులను కూటమి ప్రభుత్వం గౌరవించడాన్ని బలిజ వర్గాలు స్వాగతిస్తాయి కానీ గిరి బలిజ పేరిట జీ ఓ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. శ్రీకృష్ణ దేవరాయల వారి వంశం గా ఉన్న బలిజల్లో ఇతర కులాన్ని కలపడం బలిజలపై కూటమి ప్రభుత్వ దాడి గా బలిజలు భావిస్తారని విమర్శించారు. తక్షణం జీ ఓ ను రద్దు చేసి గిరి బలిజ లో బలిజను తొలగించాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ కోరారు.దశాబ్దాల కాలం నుండి బలిజ,కాపు వర్గాలు ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ అంశాన్ని పూర్తి చేసి, న్యాయం చేయాలని, బలిజ,కాపు వర్గాల సమస్యల కోసం బీసీ రిజర్వేషన్ కోసం త్వరలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని చందు జనార్దన్ స్పష్టత నిచ్చారు. ఈ కార్యక్రమంలో పూల శివ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్,జనసేన, సురేష్ ,పెనుమూరి కుమార్, హరి రాయల్,సురేష్ బాబు,బాల గంగాధర్ (బీజేపీ జిల్లా నాయకులు), బొగ్గరం శ్రీనివాసులు, కుంటిమిద్ది రామాంజనేయులు, ఎస్. రాము (జనసేన జిల్లా నాయకులు),దాసరి శ్రీనివాసులు,నాగిరెడ్డి (టీడీపీ జిల్లా నాయకులు), కావేటి మల్లికార్జున (బీజేపీ జిల్లా నాయకులు), ఏ.వెంకటేష్, ఎం.కరుణాకర్ ,చిట్టిబాబు, మంజునాథ్, ఎస్.గంగాధర్, వెంకటాద్రి, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ పథకాలు ఇవ్వాలి

- వైసీపీ పాలనప్రజలకు శాపంగా మారింది
- అసెంబ్లీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్ సమస్యల్ని వినిపించిన ఎమ్మెల్యే సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 23:** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని ప్రజలకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం కొనసాగుతున్నదని అది ప్రజలకు చేరాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారుగత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో వ్యవహరించిన కక్షపూరిత చర్యలు.. నేటికీ ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా విమర్శలు చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జీరో అవర్ లో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ఇవ్వడంపై



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల రేషన్ కార్డులు, పెన్షన్లు తొలగించారన్నారు. దీని వలన ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అందుకోలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరవుతున్నాయని.. అయితే ఇంకా అర్హులకు రేషన్ కార్డులు రావాల్సి ఉందన్నారు. పథకాలన్నింటికీ రేషన్ కార్డులు ప్రామాణికం కావడం వలన చాలా మందికి పథకాలు అందడం లేదన్నారు. హౌస్ మ్యాపింగ్ సమస్య వలన పథకాలకు దూరమవుతున్నారన్నారు. హౌస్ మ్యాపింగ్ వియంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు, గ్రామ వాలంటీర్లు చేసిన లోపాల వల్ల సమస్యలు వచ్చాయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా నమోదు కాకపోవడం, ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులతో కాకుండా వేరుగా ఉన్నా అవి నమోదు చేయకపోవడం, విద్యుత్ బిల్లులు ఎక్కువగా చూపి వాటిని సరిచేయకపోవడం వంటివి ఉన్నాయన్నారు. అందుకే అధ్యక్షా హౌస్ మ్యాపింగ్ తక్షణమే చేయాల్సిన అవసరం ఉందన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి దీనిపై స్పందించి.. హౌస్ మ్యాపింగ్ చేయడానికి చర్యలు తీసుకొని తద్వారా కొత్త పింఛన్లు రావడానికి మార్గం సుగమం చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు...

## శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ...

- అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి




**అంకుశం ప్రతినిది పుట్టపర్తి : సెప్టెంబర్23:** కోట్లాది మంది ప్రజల ఆరాధ్య దైవమైన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు నవంబర్ మాసంలో ప్రారంభమవుతాయని ,అందుకు తగిన ఏర్పాట్లకు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరారు. ఇప్పటికే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందవా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రికి ,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలో జరుగుతున్న శాసన సభ సమావేశాల సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం అసెంబ్లీలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకల సందర్భంగా నిధుల మంజూరు, అభివృద్ధి పనులు, వసతి ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతోత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు దేశ విదేశాల నుంచి వివిఐపీలు వీఐపీలు పలు దేశాలకు చెందిన అధినేతలు ,గవర్నర్లు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు విచ్చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని ఈ ప్రాంతానికి ప్రపంచ దేశాల నుంచి సత్యసాయి బాబా 100 వ జన్మదిన వేడుకలకు సుమారు 10 లక్షలకు పైగా బాబా భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందుకు పుట్టపర్తిలో పలు అభివృద్ధి పనులు రోడ్లు, డ్రైనేజీ త్రాగునీరు ,వైద్యం ,విద్యుత్ ,పుట్టపర్తి చిత్రావతి సుందరీకరణ పనులకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ 105 కోట్ల తో డీపీఆర్ ప్రాజెక్టు పంపడం జరిగిందని వెల్లడించారు. బాబా జయంతోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, రైల్వే రవాణా సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక దృష్టి సాధించి బాబా వేడుకల సందర్భంగా జరిగే శతాజయంతోత్సవాలకు రాష్ట్ర మంత్రులతో ఒక కమిటీ వేసి ఏర్పాట్ల పర్యవేక్షణ చేపట్టాలని ,అందుకు తగిన నిధులు కేటాయించి తక్షణం విడుదల చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ప్రత్యేకంగా కోరారు.

## విజయవాడ ఉత్సవ్" విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపు.
- ఈనెల 28న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, 29న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రాక




**అంకుశం ప్రతినిధి విజయవాడ,సెప్టెంబర్ 23:** విజయవాడ ఉత్సవ్ వేదికలపై జరుగుతున్న కార్యక్రమాలను భక్తులతోపాటు నగరవాసులు ఆహ్వానిస్తున్నారని, సాయంత్రం 6 గంటల తర్వాత నగర వాసులు ఉత్సవ్ లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తున్నారన్నారు. రేపు రాష్ట్రపతి సీకే రాధకృష్ణన్ రానున్న నేపథ్యంలో మంగళవారం పున్నమి ఘాట్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్ అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ %-%విజయవాడ ఉత్సవ్ విజయవంతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ ఉత్సవం ఘనంగా ప్రారంభించుకోవడం జరిగిందని, ఈ ఉత్సవాలకు పలువురు గవర్నర్లు, కేంద్ర మంత్రులు హాజరవుతారని తెలిపారు. 28న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, 29న కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొంటారని తెలిపారు. .

మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వెంకన్న మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలు చర్చించుకునేలా విజయవాడ ఉత్సవ్ కు స్వీకారం చుట్టి, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఘనత ఎంపీ కేశినేని శివనాథ్ కే దక్కుతుందన్నారు. ఉత్సవంతో నగరం ఖ్యాతి నలు దిశలా వ్యాపించిందని, చక్కని కార్యక్రమాన్ని చేపట్టిన ఎంపీని ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. మైసూరు, హౌరా తరహాలో విజయవాడ ఉత్సవానికి గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రజల సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమలేష్, నగరాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, శాప్ డైరెక్టర్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, బొడ్డుపల్లి శ్రీను, సురభి బాలు, కుంచం దుర్గరావు, హజీజ్, జాహీద్, ఈగల సాంబ, ఎ.కొండ, క్లస్టర్ ఇన్చార్జులు ధనేకుల సుబ్బారావు, యేదుపాటి రామయ్య, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, టిడిపి నాయకులు గంగాధర రెడ్డి, సుభానీ, ఉమామహేశ్వరరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తా

- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీసతీశ్ కుమార్




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి: సెప్టెంబర్ 23:** పోలీసుల సంక్షేమంపై దృష్టి సారిస్తానని, వారికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలియజేశారు.

- ఉమ్మడి జిల్లాల పోలీస్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.
- పోలీసుల సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెల్లారు. పోలీసుల పిల్లలకు విద్య పరంగా కూడా తన వంతు సహకారం అందిస్తానన్నారు.
- త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి హెూం గార్డు మొదలుకొని అన్ని క్యాడర్ల ఉద్యోగుల సమస్యలను తెలుసుకొని వాటిని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తనవంతుగా వాటిని పరిష్కరిస్తాననని హామీ ఇచ్చారు.
- ఎస్పీని కలిసిన వారిలో పోలీస్ అధికారుల రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, ఉమ్మడి జిల్లాల పోలీస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు త్రిలోక్ నాథ్ గాండ్ల హరినాథ్, దాదా పీర్, సరోజమ్మ ఉన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై డిప్యూటీ సిఎం ను కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ళ,లీలాకృష్ణ లు

- సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని వినతి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** మండపేట నియోజకవర్గంలో పాడైపోయిన పంచాయితీ రాజ్ సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని కోరుతూ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ లు అమరావతి లో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అవశ్యకతను వివరించారు. దీనిపై పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వేగుళ్ళ తెలిపారు.

## బెజవాడ కనకదుర్గమ్మ సేవలో పోలీస్

- అమ్మవారి దర్శనానికి వచ్చిన దివ్యాంగులకు, వృద్ధులకు "సేవాదళ్" బృందం చేయూత


**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 23:** బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చే దివ్యాంగులు, వృద్ధులకు పోలీసు సేవాదళ్ బృందాలు చక్కటి సేవలందిస్తున్నాయి. పదిమంది సభ్యులతో ఏర్పాటు చేసిన ఈ బృందాలు వేకువ జాము నుంచి రాత్రి దర్శనం పూర్తయ్యే వరకు దివ్యాంగులు, వృద్ధులు దర్శనం చేసుకోవడంలో సాయం చేస్తూ భక్తుల ప్రశంసలు పొందుతున్నాయి. నవరాత్రులలో రెండవ రోజైన మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారిని సేవించుకోవడానికి సత్తుపల్లి నుంచి ఎం. రజని అనే దివ్యాంగురాలు తన భర్త కృష్ణయ్యతో కలసి విజయవాడకు వచ్చారు. వృద్ధుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులో ఇంద్రకీలాద్రి పైకి చేరుకోగా, అక్కడి నుంచి చక్రాల కుర్చీలో సేవాదళ్ సభ్యులు ఆమెను దర్శనానికి తీసుకువెళ్లారు. పోలీస్ ఏఆర్ విభాగానికి



చెందిన ముగ్గురు మహిళా సేవాదళ్ సభ్యులు తనకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారని, వారికి, పోలీస్ శాఖకు, దేవస్థానానికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కృష్ణయ్య-రజనీ దంపతులు చెప్పారు.

## జాతీయ రహదారుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి





- నవంబర్ మొదటివారం లోగా పూర్తి కావాలి
- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబరు 23:** శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పనులను వేగవంతంగా నవంబరు మొదటి వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశించారు.మంగళవారం జాతీయ రహదారుల పనుల పురోగతిపై కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో తొలుత పుట్టపర్తి మండలం జగరాజుపల్లి హైవే, గండ్ల మారెమ్మ గుడి వద్ద, గువ్వల గట్టు పల్లి వద్దా తదితర ప్రాంతాలను పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పనులను వేగవంతంగా నవంబరు మొదటి వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా జాప్యానికి తావివ్వరాదని అన్నారు.పుట్టపర్తి నుండి కోదూరు వరకు 46.76 కిలోమీటర్ల నాలుగు లైన్ల రహదారి విస్తరణకు పనులు చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం సుమారు 72 శాతం పనులు పూర్తి అయినవని మిగిలిన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జాతీయ రహదారుల అధికారులు కలెక్టర్ కు నివేదించారు. అలాగే శ్రీ సత్య సాయి శత జయంతి సందర్భంగా రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పుట్టపర్తి బైపాస్ రోడ్డు 15 కిలోమీటర్లు అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రస్తుతం వరకు 50% పనులు పూర్తికాబడినవని తెలిపారు.

శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల కు అంత పూర్తి కావాలని జాతీయ రోడ్ల ఇరుపక్కల చెట్లు నాటాలని సామాజిక బాధ్యతగా చెట్లను పెంచాలని అన్నారు. చెట్లను అధికారుల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే రోడ్లకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల శాఖ డి ఈ గిద్దయ్య, జేఈ కావ్య, అథారిటీ ఇంజనీర్ ఆర్ రవి, కాంట్రాక్టర్ ఎన్ ఎస్ పి ఆర్ భాస్కర్ రెడ్డి, ఎల్ ఎన్ మాల్వియా, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవత శ్రీశ్రీశ్రీ పుంతలో ముసలమ్మ తల్లి జాతర. హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** భక్తి, ఆనందాల నడుమ దుప్పలపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పుంతలో ముసలమ్మ తల్లి అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# విశ్వంలో ఘనంగా యుఎస్ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్

**అంకుశం ప్రతినిధి తిరుపతి, సెప్టెంబర్ 23 :** యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "యుఎస్ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ - 2025" ను తిరుపతి విశ్వం హైస్కూల్, విశ్వంనగర్, జీవకోన వేదికగా విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, సహకారాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తిరుపతి, పరిసర ప్రాంతాల పాఠశాలలు ఈ వేదికపై ఒకతాటిపైకి వచ్చాయి. తిరుపతిలో తొలిసారిగా నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల విద్యార్థులు స్పాట్ పెయింటింగ్, ప్రసంగం, గ్రూప్ డాన్స్, వన్-యాక్ట్ ప్లే, సైన్స్ ఫెయిర్ వంటి విభాగాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ, విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా సమగ్రవిద్యను అభ్యసించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా అపుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు, విశ్వం ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డా. ఎన్. విశ్వనాథ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆయన



మాట్లాడుతూ, ఇలాంటి జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ గుణాలను పెంపొందించడమే కాకుండా, వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దుతాయని అభిప్రాయపడ్డారు. యుఎస్ఓ సెక్రటరీ జనరల్ నైనా జైన్ సాన్నిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యుఎస్ఓ వైస్ ప్రెసిడెంట్ కె.వి. త్యాగరాజన్, విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, యుఎస్ఓ ట్రెజరర్ విజయ్ కుమార్ మెహ్రా, తిరుపతి జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త డాక్టర్ వి. చంద్రశేఖర్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుఎస్ఓ సెక్రటరీ జనరల్ నైనా జైన్ మాట్లాడుతూ, గత 75 ఏళ్లుగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు యుఎస్ఓ అంకితభావంతో పనిచేస్తూ, విద్యా మరియు పాఠ్య కార్యక్రమాల్లో అవకాశాలను కల్పిస్తూ, సమగ్ర అభివృద్ధి, నాయకత్వం, సృజనాత్మకతకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ తరహా జాతీయస్థాయి ఉత్సవాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన యుఎస్ఓ బృందానికి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రవీంద్ర రెడ్డి, రామ కృష్ణరెడ్డి, జనార్ధన్ రెడ్డి, వివిధ పాఠశాలల అధినేతలు, ఉపాధ్యాయులు, తలిదండ్రులు తదితరులు పాల్గొని యూఎస్ఓ, విశ్వం విద్యాసంస్థలకు అభినందనలు తెలిపారు.

# భక్తులు కోరినన్ని లడ్డూ ప్రసాదం సిద్ధం

- 11 రోజులకు 36 లక్షల లడ్డూలు
- మూలా నక్షత్రం, విజయదశమి రోజున ఉచిత లడ్డు ప్రసాదం పంపిణీ
- నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 23:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఉన్న ప్రత్యేకతలలో లడ్డు ప్రసాదం కూడా అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరు ఎక్కువ మొత్తంలో లడ్డూలు కొనుగోలు చేస్తారని, సాధారణంగా మామూలు రోజుల్లోనే లడ్డు ప్రసాదానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందని, నవరాత్రి రోజులలో లడ్డు ప్రసాదం డిమాండ్ మరింత పెరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని శరన్నవరాత్రి ఉత్సవాలకు వస్తున్న భక్తులకు కోరినన్ని లడ్డూలు సిద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు.

లడ్డు ప్రసాద తయారీ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తంగా నవరాత్రి ఉత్సవాలకు 36 లక్షల లడ్డూలు అవసరమవుతాయని భావించి ఆ మేరకు సిద్ధం చేస్తున్నట్లు



తెలిపారు. ఇంకా ఎక్కువ అవసరమైతే తయారు చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల సంఖ్య అసాధారణ స్థాయిలో ఉంటుందన్నారు. అదే సమయంలో లడ్డు ప్రసాదానికి కూడా డిమాండ్ పెరుగుతుందని, దీన్ని దృష్టిలో లడ్డూలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. భక్తులకు ఆరోజు ఉచిత లడ్డు ప్రసాదం కూడా అందించడం జరుగుతుందన్నారు. రోజువారి రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రసాద విక్రయ కేంద్రాలను అప్పటికప్పుడు పెంచేందుకు దేవస్థానం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇప్పటికే కనకదుర్గ నగర్ తో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కూడా ప్రసాద విక్రయ కేంద్రాలు ఉన్నాయని.. భక్తులు ఆయా కేంద్రాల్లో కూడా కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న ముడి సరుకుల నాణ్యత కూడా పరిశీలించారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో దేవస్థానం ప్రసాదం కేంద్రం సహాయక అధికారి ఎం ఎస్ ఎల్ శ్రీనివాస్, పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**రియల్ టైం ఫీడ్బ్యాక్ ఆధారంగా సేవలు:**

రియల్ టైం ఫీడ్ బ్యాక్ ఆధారంగా భక్తులకు సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక రవాణా సదుపాయం కల్పించామని తెలిపారు.

# బధిరుల సంక్షేమమే ప్రభుత్వధ్యేయం...- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 23:** బధిరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు . మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బధిరుల మరియుసైన్ లాంగ్వేజ్ దినోత్సవకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత అంతర్జాతీయబధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. వినికిడి లోపం అనేది ఒక బలహీనత కాదని అది ఒక ప్రత్యేకమైన జీవనశైలి అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో వినికిడి లోపం ఉన్నవారు ఒకఅంతర్భాగమని వారందరూ కూడా మనలాగే కలలు ,ఆశయాలు ,సామర్థ్యాలు కలిగిఉంటారని ముఖ్యంగా సైగల భాష ద్వారా వారు తమ భావాలను,ఆలోచనలను వ్యక్తపరచగలరని తెలిపారు. బధిరులను ఆత్మీయంగా పలకరించే క్రమంలో సైగల భాషను నేర్చుకోవడం ద్వారా వారితో మరింత సులువుగా ఉండ వచ్చునని, అలాగే వారి ఆలోచనలు భావాలను కూడా గుర్తించేందుకు






వీలుంటుంది అని అన్నారు. కేంద్ర రాష్ట్ర. ప్రభుత్వాలు సమాజంలో వినికిడి లోపం ఉన్న వారిని అన్ని విధాల ఆదుకునేందుకు వారినిఅనేకవిధాలకార్యక్రమాల ద్వారా అవకాశాలు కల్పించడం జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య ఉద్యోగం ఆరోగ్య సంరక్షమ వంటి రంగాలలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. . బదురుల సంక్షేమం కొరకు అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు 45 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాగే అర్హులైన 6, 707 మంది బదురులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నట్లు తెలిపారు.బధిరులు కూడా మనోధైర్యంతో ముందుకు సాగుతూ అన్ని రంగాలలోనూ విజయం సాధించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా బధిరుల సమస్యలనుపరిష్కరించుటకు తన వంతు సహకారాలు అందిస్తామన్నారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల ఛైర్మన్గ నారాయణ స్వామి మాట్లాడుతూ బధిరుల సంక్షేమంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్నదని చంద్రబాబు నాయకత్వంలో అద్భుతంగా పనిచేస్తామని సంక్షేమంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు

ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతివాంతుల శాఖ ఏడి అర్చన సర్వ శిక్ష అభియాన్ పిడి శైలజ, ఆర్డిటి ప్రతినిధి రఫీ, పలువురు బదిరుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు లక్ష్మీ నరసింహ రాఘవేంద్ర రామతుల్లా శ్రీరాములు ప్రిన్సిపాల్ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవకులు భగవద్బంధువులు

- టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 23:** తిరుమలలో భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులు భగవద్బంధువులు అని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు అన్నారు.తిరుమలలోని ఆస్థాన మండపంలో బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులతో చైర్మన్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన ప్రతిసారి శ్రీవారి సేవకుల గురించే ప్రస్తావిస్తానని తెలిపారు. దేశంలోని ఎంతోమంది ప్రముఖులు శ్రీవారి సేవ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని తెలిపారు. ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాలతో శ్రీవారి సేవను మరింత బలోపేతం చేస్తామని





అన్నారు. శ్రీవారి సేవా విభాగం పదింతలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శ్రీవారి సేవకుల సేవా కాలం ముగిసిన అనంతరం వారు భక్తులకు అందిస్తున్న విశేష సేవలకుగాను మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.

తమ సందేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ భగవంతునికి భక్తునికి మధ్య అనుసంధానకర్తలుగా శ్రీవారి సేవకులు తమ సేవలు అమోఘంగా అందిస్తున్నారు. పని వేళలతో పని లేకుండా నిరంతరం భక్తుల సేవలో అహర్నిశలు శ్రమించే టీటీడీ ఉద్యోగులకు ప్రతి విభాగంలోనూ నేడు శ్రీవారి సేవకులు వెన్నుదన్నుగా ఉంటూ భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి మురళీ కృష్ణ శ్రీవారి సేవకుల సేవలు గణనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఆలయాల పునర్నిర్మాణాలకు సహకారం అందించండి

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే దగ్గుపాటి విన్నపం

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 23:** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గంలోని అనంతపురం నగరంలోని ఆలయాల పునర్నిర్మాణం, ఇతర సౌకర్యాల కల్పనకు సహకారం అందించాలని.. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. నగరంలోని



మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతులు త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం మొత్తం అంచనా వ్యయంలో 20శాతం దాతల సహకారం తీసుకోవాలని ఉందని.. అయితే అంత మొత్తంలో దాతల నుంచి సమకూరే అవకాశం లేదన్నారు. అందుకే దాతల సహకారాన్ని దయచేసి 10శాతం తగ్గించాలని కోరారు. మిగిలిన 90శాతంకి సంబంధించి పూర్తి అంచనా వ్యయాన్ని కామన్ గుడ్ ఫండ్ (%జ+ఖీ%) నుంచి మంజూరు చేయాలని అభ్యర్థించారు. దీనిపై మంత్రి రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. మొదటి రోడ్డు ఆలయంతో పాటు మిగిలిన ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..

## సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీ ని కలిసిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్ 23:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్యాం ప్రసాద్ ని, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శు భాకాంక్షలు తెలియజేసిన




విష్ణువర్ధన్ రెడ్డి త్వరలో ప్రతిష్టాత్మకంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి ఉత్సవాలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేయుచున్న శుభసందర్భంగా జయంతి ఉత్సవాలు ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని వారికి విన్నవించారు. కూటమి ప్రభుత్వం ద్వారా 100వ జయంతి ఉత్సవాలు నిర్వహణ పనుల విషయాలపైన, జిల్లాలో ఉన్న శాంతిభద్రతల విషయాలపైన సుదీర్ఘంగా చర్చించి, జిల్లా లో నెలకొన్న అనేక విషయాలు గురించి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మా వంతు బాధ్యతగా మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు దీనికి జిల్లా కలెక్టర్ గారు ఎస్పీ సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రొద్దం ఉత్తమరెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్ పిడి పార్థసారథి, జిల్లా సీనియర్ నాయకులు సుదర్శన్, కత్తి రాజ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ సీనియర్ నాయకులు శేషాద్రి నాయుడు సుదర్శన్ నాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే అరెస్టులు తప్పవు

- జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్

**పోరుమామిళ్ల/కడప, సెప్టెంబర్ 23(అంకుశం పత్రిక):** సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం రెచ్చగొట్టే పోస్టులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసభ్యకర పోస్టులు పెడితే అరెస్టులు తప్పవని, జైలుకు పంపుతామని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ హెచ్చరించారు. ఈ సమస్య మీద మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో రివ్యూ జరిగిందని




అన్నారు. నోరుందికదా అని, స్వేచ్ఛ అంటూ అసభ్య పదజాలం వాడుతూ ప్రతిదానికీ స్త్రీలను చేర్చి మాట్లాడితే కచ్చితంగా అరెస్టులు చేస్తామని, ఈ చర్యలు ఇల్లీగల్ అని, క్రైమ్ అని ఎస్పీ అన్నారు. జిల్లాలో ఇంతవరకు సోషల్ మీడియాలో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు 164 కేసులు రిజిస్టర్ చేయడం జరిగిందని, 70 మందికి పైగా అరెస్టులు చేయడం జరిగిందని అన్నారు. ఇది చాలా సీరియస్ విషయం అని, పేరు అడ్రస్ ఉండదని ఈ విధంగా చాలామంది ప్రవర్తిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఎస్పీ అన్నారు. ఒక ప్రత్యేక సెల్ ద్వారా ఇలాంటి వాళ్లందరినీ గుర్తించి తప్పకుండా అరెస్టులు చేస్తామన్నారు. మహిళలు, మీడియా, సివిల్ సొసైటీ, రాజకీయ నాయకులు, ఆఖరుకు జ్యుడీషియల్ కూడా బాధితులుగా ఉన్నారన్నారు. నేరస్తులను గుర్తించి ఖచ్చితంగా అరెస్టులు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సోషల్ మీడియా పోస్టులపై గట్టి నిఘా ఉంచామని, వాటిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటపుడు అలోచించి పోస్ట్ చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియాను మంచి కోసమే వినియోగించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియా ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కడపపోలీస్ సోషల్ మీడియా ఏజిమెయిల్.కామ్ లేదా వాట్సాప్ నెంబర్ 9121100686 లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఘనంగా ఆర్.పి.ఎఫ్. రైసింగ్ డే వారోత్సవాలు! అనాధ ఆశ్రమం లో పండ్లు, బ్రెడ్ అందజేత!

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 23:** ధర్మవరం రైల్వే స్టేషన్ లో ఆర్ పి ఎఫ్ వారోత్సవాలు సందర్భంగా ఆర్ పి ఎఫ్ అధికారులు సీఐ ఇ. నాగేశ్వరరావు, ఎస్ ఐ ఏ. కోటేశ్వరరావు, ఏ ఎస్ ఐ కె. పుల్లయ్య, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొని సేవా కార్యక్రమం కింద గొట్లూరు అనాధ ఆశ్రమం లో మరియు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు బ్రెడ్ లను మరియు ఫలహారం లు పంచినారు.

